## 226వ అధ్యాయం

# ٢٢٦ - بَابُ فَضْلِ الصَّوْمِ وَغَيْرِهِ فِي الْعَشْرِ الأَوَّلِ مِنْ ذِي الْحِجَّةِ

# జిల్‌హిజ్జా మాసపు తొలి దశకంలో ఉపవాసం మరియు ఇతర సత్కార్యాల ఘనత

1250. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం ప్రకారం, దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: రమజాన్ మాసపు తొలి పదిరోజుల్లో చేయబడిన సత్కార్యాల కన్నా ఇతర దినాల్లో చేసిన సత్కార్యాలేవీ దేవుని దృష్టిలో అత్యంత ప్రియమైనవి కావు.

అది విని సహచరులు సందేహ పడుతూ, "దైవప్రవక్తా! అల్లాహ్ మార్గంలో చేయబడే పోరాటం కూడా (దాని కన్నా ప్రియమైనది) కాదా?" అని అడిగారు. దానికి సమాధానమిస్తూ, "అల్లాహ్ మార్గంలో చేయబడిన పోరాటం కూడా (ప్రియమైనది) కాదు. ఒకవేళ ఎవరయినా ధన ప్రాణాలు సమేతంగా బయలుదేరి వాటిలో ఏదీ తిరిగిరాకపోతే (అంటే దైవమార్గంలో వీరమరణం పొందితే మాత్రం నిశ్చయంగా అతను శ్రేష్ఠుడే)" అని చెప్పారు. (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని పండుగల ప్రకరణం)

١٢٥٠ - عَنِ ابنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنهُمَا قالَ: قالَ رسولُ اللهِ ﷺ: «مَا مِنْ أَيامِ العَمَلُ الصَّالحُ فِيهَا أَحَبُّ إلَى اللهِ مِنْ هذِهِ الأَيَّامِ» يعني: أَيامَ العشرِ، قالوا: يا رسولَ اللهِ! وَلا الجهادُ في سبيلِ اللهِ؟ قالَ: «وَلا الجهادُ في سبيلِ اللهِ، إلَّا رَجُلٌ خَرَجَ بِنَفسِهِ، وَمَالِهِ، فَلَم يَرجِعْ مِنْ ذلكَ بِشَيءٍ» رواه البخاريُّ.

## ముఖ్యాంశాలు

జిల్‌హిజ్జా మాసపు మొదటి పదిరోజుల్లో హజ్ యాత్రికులు ప్రత్యేక ఆరాధనా కార్య కలాపాలు నిర్వర్తిస్తారు. కాని హజ్ చేయలేకపోతున్నవారు ఆ పుణ్యానికి నోచుకోలేరు. అందుకని అలాంటివారు తమ స్వంత ప్రదేశాల్లోనే ఉండి నఫిల్ ఉపవాసాలు ఇతర ఆరాధనా కార్యకలాపాలు చేసుకొని వీలైనంత ఎక్కువగా పుణ్యాన్ని సంపాదించుకోగలగాలన్న ఉద్దేశ్యంతో జిల్‌హిజ్జా మాసపు తొలి పది రోజుల్లో చేయబడే సత్కార్యాలు దేవునికి అత్యంత ప్రియమైనవని ప్రకటించడం జరిగింది. ఇస్లాంలో 'జిహాద్'కు చాలా ప్రాముఖ్యత ఉందన్న విషయం కూడా ఈ హదీసు ద్వారా బోధపడుతున్నది.